Digital, tmedia.net.in
# టీ-మీడియా
tmedia.net.in
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5
GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN
ఆదివారం 30/08/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్‌కు బిగ్ షాక్

**⏭ పార్టీ సభ్యత్వం రద్దు చేసిన ఎంఐఎం**

**టి మీడియా , ఆగస్టు 29 , హైదరాబాద్ బ్యూరో :** ఏఐఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్‌పై ఆ పార్టీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయన పార్టీ సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేసినట్లు పార్టీ జాయింట్ సెక్రటరీ ఎస్?ఏ హుస్సేన్ అన్వర్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. అలాగే తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి వెంటనే శాసన మండలి ఛైర్మన్‌కు సమర్పించాలని ఆదేశించారు. 4 రోజుల క్రితం అత్తాపూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మీర్జా రహమత్ బేగ్ మహిళలతో అసభ్యంగా ప్రవర్తించారనే ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో చర్యలు



తీసుకున్నట్లు సమాచారం. అయితే ఈ ఆరోపణలే పార్టీ నిర్ణయానికి కారణమని ఎంఐఎం అధికారికంగా వెల్లడించలేదు. ప్రస్తుతం ఆయనపై పార్టీ తీసుకున్న చర్య రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. బహిష్కరణ వెనకున్న మర్మమేంటి మజ్లిస్ నుంచి ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్‌ను ఎందుకు బహిష్కరించారో చెప్పాలని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్ చేశారు. అర్ధరాత్రి సస్పెండ్ చేయడం వెనుక మర్మమేంటని ప్రశ్నించారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్? ఒవైసీ దీనిపై సమాధానం చెప్పాలన్నారు. ఈ ఘటనపై ప్రజలకు నిజాలు తెలియాలన్నారు.

# విత్తన రైతులకు భారీ టోకరా

**⏭ కంపెనీ పేరుతో కాలయాపన**

**⏭ సూత్రధారుల్లో రైతు సంఘం ముసుగు నేత**

**⏭ చనిపోయిన ఉద్యోగి పరిహారం కూడా స్వాహా**

**⏭ సత్తుపల్లి నియోజకవర్గం కేంద్రంగా మాయాజాలం**





**టి మీడియా, ఆగస్టు 29, ఖమ్మం బ్యూరో:** అభివృద్ధి ప్రదాత బిరుదును ప్రజల నుంచి పొందడంతో పాటు, వ్యవసాయ మంత్రిగా తెలంగాణ వ్యాప్తంగా పర్యటిస్తూ రైతు సంక్షేమం కోసం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఆయన రాజకీయ జీవితం ప్రారంభించిన సత్తుపల్లి నియోజకవర్గాన్ని కేంద్రంగా చేసుకుని కొంతమంది ఒక టీమ్‌గా ఏర్పడి జిల్లాలోని సత్తుపల్లి, వైరా, పాలేరు, ఇల్లందు నియోజకవర్గాల్లోని పేద, మధ్యతరగతి రైతులను టార్గెట్‌గా చేసుకుని మాయాజాలం మొదలుపెట్టి కోట్ల రూపాయలకు టోకరా వేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

ఈ టీమ్ సభ్యుల్లో తల్లాడ మండలంలో రైతు నేతగా చలామణి అవుతున్న వ్యక్తి ఉన్నాడనే ఆరోపణలు ఉన్నాయి. ఆయన ముఖ్య అనుచరుడిగా ఉన్న మొక్కజొన్న కంపెనీ ఉద్యోగి (అనధికార నియామకం) రోడ్డు ప్రమాదంలో ఐదు నెలల క్రితం మరణించగా, అతని కుటుంబానికి విత్తన కంపెనీ ఇచ్చిన పరిహారాన్ని స్వాహా చేసి, చెల్లని చెక్కును బాధిత కుటుంబానికి ఇచ్చారని ఆరోపణలు ఉన్నాయి. ఫొటోలు తీసి కంపెనీకి పంపినట్లు సమాచారం.

రైతులతో విత్తన సాగు కోసం చేసే అగ్రిమెంట్లకు చట్టబద్ధత లేదని ఐదు నెలల క్రితం టి మీడియా పేర్కొన్న విషయం వాస్తవమేనని తాజాగా తేలిందని కథనం పేర్కొంది. కోట్ల రూపాయల విలువైన మొక్కజొన్న విత్తనాలను రైతుల నుంచి సేకరించిన ఈ దళారులు, ఆరు నెలలుగా రైతులకు విత్తనాలు, చెల్లింపులు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. దీనిపై రైతులు కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేశారు.

### నిబంధనలకు విరుద్ధంగా అగ్రిమెంట్లు?

తెలంగాణలో విత్తన చట్టానికి లోబడి మాత్రమే కంపెనీలు రైతులతో తమ అధికారిక ప్రతినిధుల ద్వారా ఒప్పందాలు చేసుకోవాల్సి ఉంటుంది. ఆర్గనైజర్ల వివరాలను వ్యవసాయ శాఖ వద్ద నమోదు చేయాల్సి ఉంటుంది. అయితే ఈ రెండు నిబంధనలు అమలు కావడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కంపెనీకి అధికారిక ప్రతినిధులుగా ఉన్న కొంతమంది అనధికారికంగా ఏజెంట్లను నియమించి, వారికి కొన్ని ప్రాంతాల బాధ్యతలు అప్పగిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అనధికారిక ఏజెంట్లు మరికొంతమంది రైతు కుటుంబాలకు చెందిన వారిని సబ్‌ఏజెంట్లుగా నియమించి, వారికి కొన్ని గ్రామాలను కేటాయించి, వారినే కంపెనీ అధికారిక ప్రతినిధులుగా చూపిస్తూ రైతులతో అగ్రిమెంట్లు చేయిస్తూ మోసం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

ఉత్పత్తి అయిన పంటను కొనుగోలు చేసే సమయంలోనూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని చెబుతున్నారు. అయినప్పటికీ వడ్డీ లేని పెట్టుబడి, విత్తనాలు వస్తున్నాయనే ఉద్దేశంతో రైతులు సాగు చేస్తున్నారు. ఈ ఏడాది ఆరు నెలల క్రితం తీసుకున్న మొక్కజొన్న పంటలకు నేటికీ చెల్లింపులు చేయకపోవడంతో మోసం జరిగిందని గ్రహించిన కొణిజర్ల రైతులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఇంత జరిగినప్పటికీ రైతు సంఘం నాయకులుగా చలామణి అవుతున్నవారు, వ్యవసాయ శాఖ అధికారులు నోరు మెదపకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

### కంటితుడుపుగా ఆందోళనలు

అప్పుడప్పుడూ కంటితుడుపుగా ధర్నాలు, హడావుడి కార్యక్రమాలు చేయడం కొంతమందికి అలవాటుగా మారిందనే విమర్శలు ఉన్నాయి. నాలుగు నెలల క్రితం కామేపల్లిలో ఒక రైతు సంఘం ఆధ్వర్యంలో చెల్లింపుల కోసం రెండు గంటల పాటు ఆందోళన జరిగింది. విత్తన కంపెనీ అధికారిక ప్రతినిధులపై కాకుండా, రోజుకూలీకి పనిచేసే అనధికారిక వ్యక్తులకు వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహించినట్లు సమాచారం. అయితే నేటికీ సమస్య పరిష్కారం కాలేదు. రఘునాథపాలెం మండలానికి చెందిన విత్తన కంపెనీ ప్రతినిధి, సీఎం రేవంత్‌రెడ్డితో దిగినట్లుగా కనిపించే ఒక మార్ఫింగ్ ఫొటోను డీపీగా పెట్టుకుని రైతులను మోసం చేసే ప్రక్రియలో కీలకంగా వ్యవహరిస్తున్నాడనే ఆరోపణలు ఉన్నాయి.

ఇతను రైతులతో చేసినట్లు చెబుతున్న అగ్రిమెంట్లు కలర్ జిరాక్స్ స్టాంప్ పేపర్లపై ఉన్నాయని, అందులోని అంశాలకు ఎటువంటి చట్టబద్ధత లేదని ఆరోపణలు ఉన్నాయి. ఇతను సత్తుపల్లి నియోజకవర్గంలోని విత్తన కంపెనీకి చెందిన వ్యక్తికి ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నాడని సమాచారం. కోట్ల రూపాయల ఆస్తులు ఎలా సమకూరాయనే విషయం అక్కడ బహిరంగ రహస్యమనే ప్రచారం ఉంది.

గత ప్రభుత్వ కాలంలో కేసీఆర్‌తో దిగినట్లుగా కనిపించే మార్ఫింగ్ ఫొటోను డీపీగా పెట్టుకున్నట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి.

### భాస్కరుడు--బంధువు రాంబాబు?

మొక్కజొన్న విత్తన కంపెనీ (మిగతా 2లో)

# అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు పొడిగించండి



**⏭ సీఈసీకి రేవంత్ రెడ్డి లేఖ**

**టి మీడియా , ఆగస్టు 29 , హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఐఆర్ గడువు పొడిగించాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌లకు మరో నాలుగు వారాలు సమయం ఇవ్వడంతో పాటు తుది ఓటర్ల జాబితా ప్రచురణ తేదీ సవరించాలని సీఈసీ జ్ఞానేష్ కుమార్‌కు సీఎం లేఖ రాశారు. ఓటర్లకు అవసరమైన సహాయం అందించేందుకు పట్టణ ప్రాంతాల్లో హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. కనీసం రెండు సార్లు గ్రామ, వార్డు సభలు నిర్వహించి ముసాయిదా ఓటరు జాబితాను చదివి వినిపించాలన్నారు. అర్హత ఉన్న ఒక్క ఓటు కూడా పోవద్దన్న సీఎం రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం ఇచ్చేందుకు సిద్ధమని తెలిపారు.

నోటీసు ఇవ్వకుండానే తొలగించారు

ఎస్ఐఆర్ ప్రక్రియ కారణంగా అర్హత ఉన్న ఒక్క ఓటరు పేరు తొలగిపోకూడదని, అలాగే అనర్హులైన ఓటరు ఎవరూ జాబితాలో చేరకూడదని రేవంత్ రెడ్డి కేంద్ర ఎన్నికల కమిషన్‌ను కోరారు. అభ్యంతరాలు, ఫిర్యాదులు సమర్పించే గడువు పొడిగించడంతో పాటు ఓటర్లకు తగిన సమయం, అవసరమైన సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు సీఎం లేఖ రాశారు. రాష్ట్రంలో 3 కోట్ల 38లక్షల ఓటర్లు ఉండగా అందులో 73 లక్షల 39వేలు మృతి, డూప్లికేట్, ఆబ్‌సెంట్, ఇతర ప్రాంతాలకు షిఫ్టయిన ఏఎస్?డీడీ కేటగిరీలో పెట్టారని సీఈసీకి రాసిన లేఖలో సీఎం వివరించారు. అన్‌మ్యాపింగ్, అనామలిస్ కేటగిరీల్లో మరో 92 లక్షల 86 వేల మందికి నోటీసులు ఇస్తున్నారన్నారు. సుమారు మూడో వంతు ఓటర్లు నిరూపించుకోవడం లేదా ఓటు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు.ఏఎస్‌డీడీ కేటగిరీలో సుమారు 62 శాతం అంటే 45 లక్షల 19 వేల మంది శాశ్వతంగా షిఫ్ట్ అయిన కేటగిరీలో పెట్టారన్న (మిగతా 2లో)

# మనసు మార్చుకున్న నేపాల్

**⏭ విదేశీ సహాయ బృందాల రాకకు అనుమతి**

**⏭ 626కి చేరిన మృతుల సంఖ్య**



**టి మీడియా , ఆగస్టు 29 , ఢిల్లీ బ్యూరో :** జలప్రళయంతో కనీవినీ ఎరుగనిరీతిలో దెబ్బతిన్న నేపాల్ మనసు మార్చుకుంది. వరద సహాయచర్యల కోసం విదేశీసాయం అవసరం లేదన్న తన నిర్ణయంపై వెనక్కి తగ్గింది. విదేశీ సహాయ బృందాల రాకకు అంగీకరించింది. భారత్, చైనా, ఆస్ట్రేలియా, దక్షిణ కొరియా దేశాలకు చెందిన సహాయ నిపుణులను అనుమతించింది. మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతుండటం, విదేశీయులు భారీగా గల్లంతు కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొదట్లో తమ సైన్యమే సహాయ చర్యలు చేపడుతుందన్న బాలేంద్ర షా ప్రభుత్వం అంతర్జాతీయంగా ఒత్తిడి పెరగటంతో వెనక్కి తగ్గింది. నేపాల్ జాతీయ విపత్తు నిర్వహణ కేంద్రం అంచనాల తర్వాత, విదేశీ నిపుణులు, సాంకేతిక బృందాలకు అనుమతి మంజూరు చేసింది. టన్నెల్స్?లో చిక్కుకున్న వారిని రక్షించడం, డీఎన్?ఏ పరీక్షల ద్వారా మృతదేహాలను గుర్తించటానికి ఈ బృందాలు సాయం అందించనున్నాయి. 11 మంది సభ్యులతో కూడిన భారత నిపుణుల బృందం (మిగతా 2లో)

# ప్రైవేట్ స్కూళ్ల ఆగడాలకు చెక్

**⏭ ఆన్‌లైన్ ఫిర్యాదుల పోర్టల్ తెచ్చిన ప్రభుత్వం!**

**టి మీడియా , ఆగస్టు 29 , హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల పేరుతో జరుగుతున్న అధిక వసూళ్లు, అదనపు చార్జీల బాదుడు, నిబంధనల ఉల్లంఘనలు మరియు మౌలిక సదుపాయాల లేమి వంటి సమస్యలపై తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. విద్యాశాఖ అధికారుల ఆఫీసుల చుట్టూ తిరిగే పనిలేకుండా విద్యార్థుల తల్లిదండ్రులు నేరుగా ఆన్‌లైన్‌లోనే ఫిర్యాదులు చేసేందుకు 'ప్రైవేట్ స్కూల్ కంప్లైంట్ మానిటరింగ్ సిస్టమ్' ను అందుబాటులోకి తెచ్చింది. స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ అధికారిక వెబ్‌సైట్‌లోని 'ఆన్‌లైన్ సర్వీసెస్' విభాగం ద్వారా ఈ సేవలను వినియోగించుకోవచ్చు.

### ఏయే అంశాలపై ఫిర్యాదు చేయవచ్చు?

పాఠశాల యాజమాన్యాల అక్రమాలపై తల్లిదండ్రులు, సాధారణ ప్రజలు ఈ క్రింది అంశాలపై ఫిర్యాదులను నమోదు చేయవచ్చు:

అధిక ఫీజుల దందా: టెక్నో, (మిగతా 2లో)



## అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు పొడిగించండి

(మొదటి పేజీ తరువాయి)
సీఎం ఓటర్ల పరిశీలన విధానంలో పలు లోపాలున్నాయన్నారు. తాత్కాలికంగా బయటకు వెళ్లిన వారు శాశ్వతంగా షిఫ్టెడ్‌కు తేడా చూపలేదన్నారు. బీఎల్ఓలు వెళ్లిన సమయంలో ఏదైనా పనిపై తాత్కాలికంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారిని కూడా శాశ్వతంగా షిఫ్టెడ్?గా పెట్టారన్నారు. నిజంగా శాశ్వతంగా అడ్రస్ మారిన వారు కొత్త ప్రాంతాల్లో ఓటు నమోదు చేసుకునేలా సహకరించకుండా అప్పటి వరకున్న చోట ఓటు తొలగించారని సీఎం వివరించారు. నివాసం మారిన వారికి నోటీసు ఇవ్వకుండానే తొలగించారన్నారు. తాత్కాలిక నివాస మార్పుల కారణంగా పట్టణ ప్రాంతాల్లో అనేక మంది ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నందున సవరణ ప్రక్రియను మరింత సులభతరం చేయాల్సిన అవసరం ఉందన్నారు.
ఓటర్ల జాబితాలను బహిరంగంగా చదివాలి తెలంగాణ రాష్ట్రంలో సమీప భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికలు లేనందున ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను సమగ్రంగా నిర్వహించేందుకు తగిన సమయం ఉందని ముఖ్యమంత్రి లేఖలో తెలిపారు. ఈ నెల 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు ఉన్న అభ్యంతరాలు, ఫిర్యాదుల గడువును మరో నాలుగు వారాలు పొడిగించడంతో అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా ప్రచురణ తేదీని సవరించాలని రేవంత్‌రెడ్డి కోరారు. పల్లెలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం చేయాలన్న రేవంత్‌రెడ్డి కనీసం రెండుసార్లు గ్రామసభలు, వార్డు కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి ముసాయిదా ఓటర్ల జాబితాలను బహిరంగంగా చదివి వినిపించాలని ముఖ్యమంత్రి కోరారు.కూలీలు, వలస కార్మికులు, వయోవృద్ధులు డాక్యుమెంట్లను సమర్పించేందుకు వారం సమయం సరిపోదని, కనీసం మూడు నుంచి నాలుగు వారాల సమయం ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలో ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో నియోజకవర్గ, పోలింగ్ కేంద్రం స్థాయిలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి, ఓటర్లకు అవసరమైన పత్రాలపై అవగాహన కల్పించడంతో పాటు వాటిని పొందేందుకు సహకరించాలని సూచించారు. ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్‌ను అంగీకరించకపోవడం వల్ల పట్టణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్న సీఎం మండల స్థాయిలో సులభంగా లభించే ఇతర పత్రాలను కూడా ఆమోదించేలా ఆధారాల జాబితాను సవరించి విస్తరించాలని సూచించారు.

**పూర్తి సహకారం ఇస్తాం**

హైదరాబాద్‌లో నియోజకవర్గానికి 78 వేలకుపైగా నోటీసులు అందుకుంటున్న వారు ఉన్నందున కొద్దిమంది ఈఆర్‌వోలు సరిపోరన్నారు. అదనపు ఈఆర్‌వోలను కూడా నియమిండంతో పాటు నోటీసుల్లోనే విచారణ తేదీ, సమయాలను పేర్కొంటూ క్షేత్రస్థాయిలో విచారణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అర్హత ఉన్న ప్రతీ ఓటరుకు న్యాయం జరిగేలా కేంద్ర ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కోరారు. అవసరమైన సహకారాన్ని పూర్తిస్థాయిలో అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆ లేఖలో స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే సహకారంతో షాదీఖానా అభివృద్ధి



- ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌ను కలిసిన నూతన కమిటీ
- మైనారిటీల సమస్యలను వివరించిన చైర్మన్ యాకూబ్ అలీ

**టీ మీడియా,ఆగస్ట్29,సింగరేణి(కారేపల్లి):**
కారేపల్లి షాదీఖానా అభివృద్ధికి సహకారం అందించాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌ను షాదీఖానా చైర్మన్ మహమ్మద్ యాకూబ్ అలీ కోరారు.శనివారం షాదీఖానా కమిటీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ యాకూబ్ అలీ కారేపల్లి షాదీఖానాలో అవసరమైన అభివృద్ధి పనులతో పాటు మండలంలోని మైనారిటీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.షాదీఖానాలో మెరుగైన వసతుల కల్పనకు అవసరమైన సహకారం అందించాలని కోరారు.దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారంతో పాటు షాదీఖానా అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు యాకూబ్ అలీ తెలిపారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్ పాషా (షేరు),మండల మాజీ కో–ఆప్షన్ సభ్యుడు ఎండీ హనీఫ్,మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్,నాయకులు షేక్ షఫీ,షేక్ యాకూబ్ పాషా,షేక్ ఖదీర్,షేక్ జానీ,గుగులోత్ భీముడు,కృష్ణ,గుగులోత్ మంగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు



- మున్సిపల్ చైర్మన్, కమీషనర్

**టీ మీడియా ఆగస్టు 29 పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణం వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులైన డెంగ్యూ మలేరియా ముప్పు నుంచి ప్రజలను కాపాడేందుకు పెబ్బేరు మున్సిపాలిటీ ముందస్తు జాగ్రత్త చర్యలు ముమ్మరం చేశారు పట్టణంలోని పలు వార్డుల్లో మోరీల పైన చేపడుతున్న ఫాగింగ్ మురుగు నీటి నిల్వల తొలగింపు పారిశుధ్య పనులను మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ కమిషనర్ గణేశ్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వర్షాల కారణంగా డ్రెయిన్లలో నీరు నిలిచి దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందని దీనివల్ల డెంగ్యూ మలేరియా లాంటి విష జ్వరాలు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని పేర్కొన్నారు పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని కాలనీలలోనూ మోరీల పైన నిల్వ నీటి ప్రాంతాల్లో క్రమం తప్పకుండా ఫాగింగ్ ఆంటీ లార్వా స్ప్రేయింగ్ పనులు నిర్వహించాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు కమిషనర్ గణేష్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల అరికట్టడానికి మున్సిపల్ యంత్రాంగం తీసుకుంటున్న చర్యలకు ప్రజల సహకారం అత్యంత అవసరమన్నారు ఇళ్ల పరిసరాల్లో పాత టైర్లు కొబ్బరి బొండాలు పూల కుండీలు ఎయిర్ కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు వారంలో ఒక రోజు తప్పనిసరిగా డ్రై డే ను పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ యోగేష్ కుమార్ పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విత్తన రైతులకు భారీ టోకరా

(మొదటి పేజీ తరువాయి)
అధికారిక ప్రతినిధి రాంబాబు. అతని బంధువు రైతు నేత ముసుగులో ఉన్న సొసైటీ చైర్మన్‌గా ఉన్న వ్యక్తి అని ఆరోపణలు ఉన్నాయి. ఇద్దరిదీ మొక్కజొన్న విత్తన సాగు చేయించడంలో జాయింట్ వ్యాపారమనే ప్రచారం ఉంది.
వీరిద్దరూ నేరుగా ఎక్కడా కనిపించరని, కోట్ల రూపాయల వ్యాపారం సాగుతోందని ఆరోపణలు ఉన్నాయి. వైరాతో పాటు పలు నియోజకవర్గాల్లో మొక్కజొన్న విత్తన సాగు చేస్తున్న రైతులకు కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని, వీరి ద్వారా జరిగిన లావాదేవీలకు సంబంధించినవేనని తెలుస్తోంది.
ఇటీవల సత్తుపల్లి నియోజకవర్గంలో కోటి రూపాయల విలువ చేసే భూమిని ఒక వ్యక్తి కొనుగోలు చేశారని సమాచారం. ఆ భూమిని రైతుల డబ్బులతో కొనుగోలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి.

**ఉద్యోగి పరిహారం మాయం?**

మొక్కజొన్న కంపెనీకి చెందిన అధికారిక ప్రతినిధి తన ఏజెంట్ ద్వారా ఖమ్మంలో నివాసం ఉండే తల్లాడ మండలానికి చెందిన వ్యక్తిని మొక్కజొన్న విత్తన సాగు సూపర్‌వైజర్ (ఆర్గనైజర్)గా నియమించినట్లు సమాచారం.
ఏజెంట్‌తో సంబంధం లేకుండా నేరుగా యూపీఐ ద్వారా అధికారిక ప్రతినిధి ఆర్థిక లావాదేవీలు నిర్వహించినట్లు తెలుస్తోంది. కొణిజర్ల మండలం తనికెళ్లలో కార్యాలయం ఏర్పాటు చేసి, అక్కడే అనధికారిక ఆర్గనైజర్లకు భోజనం, వసతి ఏర్పాట్లు చేసినట్లు సమాచారం.
తల్లాడ మండలానికి చెందిన వ్యక్తికి తిరుమలాయపాలెం, కొణిజర్ల మండలాల్లో రైతులు, ఆర్గనైజర్, సాగు సూపర్‌వైజర్ బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. మంచి పేరు తెచ్చుకున్న ఆయన 2026 మార్చి 26న విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదానికి గురై గాయపడి, చికిత్స పొందుతూ ఏప్రిల్ 1న మృతి చెందారు.
కొంతమంది పెద్దల జోక్యంతో తక్షణ సహాయంగా కొంత మొత్తం ఇచ్చారని, మిగిలిన పరిహారం మొత్తాన్ని అధికారిక ప్రతినిధి ఖాతాకు కంపెనీ నుంచి జమ చేశారని సమాచారం.
అనంతరం ఆయన తరఫున రైతు నేత ద్వారా చెక్కు రూపంలో ఇప్పించారని, అందులో రైతు నేత ఖర్చుల పేరుతో లక్ష రూపాయలు తక్కువగా చెక్కు ఇచ్చారని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది.
బాధిత కుటుంబం బ్యాంకులో చెక్కును జమ చేయగా, ఖాతాలో డబ్బులు లేక చెక్కు రిటర్న్ అయినట్లు చెబుతున్నారు. డబ్బులు ఇస్తానని మూడు నెలల క్రితం చెల్లని చెక్కులు తీసుకున్నప్పటికీ, నేటికీ చెల్లింపులు చేయకుండా బాధిత కుటుంబాన్ని బెదిరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.
డెస్క్ జర్నలిస్టును ఆశ్రయించిన బాధిత కుటుంబ సభ్యులు తమ బాధను బయటకు చెప్పుకోలేక అనేకమంది వద్దకు తిరిగినా సమస్య పరిష్కారం కాలేదని చెబుతున్నారు. దీంతో వారు చట్టపరమైన చర్యలకు సిద్ధమవుతున్నారు.
దళారి శంకర్‌రావు
కొణిజర్లతో పాటు పలు ప్రాంతాల్లో మొక్కజొన్న రైతులకు బకాయిలు పెట్టి, అక్రమాలకు తెరలేపడం, అనధికారిక ఆర్గనైజర్ల నియామకం వంటి వ్యవహారాల్లో భాస్కరుడు, రాంబాబు టీమ్‌కు నగరంలో నివాసం ఉండే శంకర్‌రావు అనే వ్యక్తి దళారిగా వ్యవహరిస్తున్నాడనే ఆరోపణలు ఉన్నాయి.
వారిద్దరి బంధువైన ఇతనికి స్వల్ప మొత్తాలు ఇచ్చి భారీ చట్టవిరుద్ధ పనులు చేయిస్తున్నారని, తాము ఎక్కడా కనిపించకుండా ఇతని ద్వారా పనులు చేయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.
పరిహారం విషయం గురించి బాధితులు భాస్కరుడిని అడగగా, “రాంబాబు రూ.100 కోట్లు సంపాదించాడు. పోయి ఆయన ఇంటి ముందు ధర్నా చేయండి” అని మాట్లాడిన ఆడియోను టి మీడియా సేకరించినట్లు సమాచారం.
“నీకు పరిహారం ఇవ్వరు. ఏమి చేస్తావు?” అని రైతు నేత ముసుగులో ఉన్న భాస్కరుడు అన్నట్లు ఆడియోలో ఉన్నట్లు తెలుస్తోంది.
అసలు పి.ఎన్.ఆర్‌కు కంపెనీకి సంబంధం లేదని రాంబాబు చేసిన వ్యాఖ్యలు రైతులు, రైతు కుటుంబాల పట్ల ఉన్న గౌరవాన్ని తెలియజేస్తున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

(రైతులకు సొసైటీ పేరుతో, విత్తన సాగు పేరుతో రాంబాబు––భాస్కరుడు టీమ్ చేసిన, చేస్తున్న మోసాలపై మరో కథనంలో...)

# మనసు మార్చుకున్న నేపాల్

(మొదటి పేజీ తరువాయి)
నేపాల్ చేరుకుంది. నేపాల్ ప్రభుత్వ సూచన మేరకు వైద్యులు, టన్నెల్ రెస్క్యూ నిపుణులను పంపినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. ఈ నిపుణుల బృందం వరద ప్రభావిత ప్రాంతాలకు చేరుకున్నట్లు పేర్కొంది.

**ఆందోళనకర రీతిలో పెరుగుతున్న మృతుల సంఖ్య**

ఇదిలా ఉండగా, నేపాల్‌లో సంభవించిన ఘోర విపత్తులో మృతుల సంఖ్య ఆందోళనకరరీతిలో పెరుగుతోంది. నేపాల్? ప్రభుత్వం వెల్లడించిన నివేదికల ప్రకారం, ఇప్పటివరకు 626 మంది చనిపోయారు. గల్లంతయిన వారి సంఖ్య 2000కు పైనే ఉంది. ప్రభావిత ప్రాంతాల్లో సహాయకచర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. సుమారు 5000 మంది నేపాల్ ఆర్మీతో సహా మొత్తం 11,000 మందికి పైగా భద్రతా బలగాలు సహాయచర్యల్లో పాల్గొన్నాయి. వరద ప్రభావిత ప్రాంతాలను డిజాస్టర్ జోన్లుగా ప్రకటించిన నేపాల్ ప్రభుత్వం 2,500 మందిని సహాయ బృందాలు రక్షించినట్లు వెల్లడించింది. వారిలో 113మంది భారతీయులతో సహా 163మంది విదేశీయులు ఉన్నారని ప్రకటించింది. అయితే, మృతదేహాలను భద్రపరచడానికి ఆసుపత్రుల్లో స్థలం కొరత ఏర్పడింది. బురదలో కూరుకుపోయిన మృతదేహాలను వెలికితీసే క్రమంలో వాటి సంఖ్య అంతకంతకు పెరిగిపోతోందని, వాటిని భద్రపరిచేందుకు సరైన స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని స్థానిక అధికారులు పేర్కొన్నారు. త్రిశూలి, నారాయణి నదుల చిత్వాన్ పరివాహక ప్రాంతంలో దాదాపు 200 మృతదేహాలను వెలికితీసినట్లు తెలిపారు. వివిధ జిల్లాల నుంచి మృతదేహాలు వస్తూనే ఉన్నందున, వాటి సంఖ్య పెరిగే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు.

**దెబ్బతిన్న విద్యుత్ ప్రాజెక్టులు, రోడ్లు, వంతెనలు**

వరద ప్రభావానికి జల విద్యుత్ ప్రాజెక్టులు, రోడ్లు, వంతెనలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. త్రిశూలి, రసువా ప్రాంతాల్లోని వివిధ జల విద్యుత్ ప్రాజెక్టుల సొరంగాల్లో చిక్కుకున్న191మంది కార్మికులను అధికారులు సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ధుంచే, త్రిశూలి వద్ద ఏర్పాటు చేసిన అత్యవసర వైద్యకేంద్రాల ద్వారా 1,706 మందికి వైద్య సాయం అందించారు. వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉండటంతో గత నాలుగు రోజులుగా మూసివేసిన ముగ్లింగ్–ఖాట్మండు ప్రధాన రహదారిని తిరిగి తెరిచారు. దీంతో దారిమధ్యలో నిలిచిపోయిన ప్రయాణికులకు భారీ ఊరట లభించింది.

**విపత్తు సహాయ నిధికి విరాళాల వెల్లువ**

వరద ప్రభావిత ప్రాంతాలను నేపాల్ ప్రభుత్వం డిజాస్టర్ జోన్లుగా ప్రకటించింది. బాధితులను ఆదుకునేందుకు ప్రధానమంత్రి విపత్తు సహాయ నిధికి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం 36 గంటల్లోనే కోట్లాది రూపాయలు జమయ్యాయి. శుక్రవారం రాత్రి వరకు 2.295 బిలియన్ల విరాళాలు అందినట్లు నేపాల్ ప్రధాని కార్యాలయ వర్గాలు తెలిపాయి. 10 మిలియన్ల రూపాయలు, అంతకంటే ఎక్కువ విరాళం ఇచ్చే సంస్థల నుంచి ఆర్థిక మంత్రి స్వర్ణిమ్ వాగ్లే స్వయంగా విరాళాలను స్వీకరిస్తున్నారు. ఈ తాజా విరాళాలతో ఫండ్ బ్యాలెన్స్ 4.09 బిలియన్లకు చేరుకుంది.

# ప్రైవేట్ స్కూళ్ల ఆగడాలకు చెక్

(మొదటి పేజీ తరువాయి)
ఒలింపియాడ్, స్మార్ట్ క్లాస్, ప్రత్యేక శిక్షణల పేరుతో అదనపు చార్జీలు వసూలు చేయడం మరియు ఫీజు వివరాలను స్పష్టంగా వెల్లడించకపోవడం.
మౌలిక సదుపాయాల కొరత: తాగునీటి సదుపాయం, శుభ్రమైన మరుగుదొడ్లు, సరిపడా తరగతి గదులు మరియు విద్యార్థుల భద్రతా ఏర్పాట్లలో నిర్లక్ష్యం.
నిబంధనల ఉల్లంఘన: ప్రభుత్వ విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ మెయింటెనెన్స్ చేయడం, తల్లిదండ్రులపై అనవసర ఒత్తిడి తీసుకురావడం.

**ఫిర్యాదు చేసే విధానం , ప్రయోజనాలు**

ఆన్‌లైన్ నమోదు విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్‌లోని 'విభాగానికి వెళ్లి ద్వారా సులభంగా ఫిర్యాదును సమర్పించవచ్చు.
గ్రీవెన్స్ ఐడీ : ఫిర్యాదు నమోదు చేయగానే ఒక ప్రత్యేక గ్రీవెన్స్ ఐడీ నంబర్ జారీ చేయబడుతుంది.

**స్టేటస్ ట్రాకింగ్**

ఈ గ్రీవెన్స్ ఐడీ ద్వారా ఫిర్యాదు యొక్క ప్రస్తుత పురోగతిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లోనే ట్రాక్ చేసుకునే వెసులుబాటు ఉంటుంది.ఈ ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా బాధితులు అధికారుల చుట్టూ తిరిగే అవసరం తప్పడంతో పాటు, ప్రైవేట్ పాఠశాలల నిర్వహణలో పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# తెలుగు వెలుగులు.. విద్యార్థుల కళారూపాలు

- ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు
- ఆకట్టుకున్న వర్ణమాల క్యాట్‌వాక్..
- గిడుగు రామ్మూర్తికి నివాళులు



**టీ మీడియా,ఆగస్ట్29,సింగరేణి(కారేపల్లి):**
తెలుగు భాష గొప్పతనాన్ని చాటుతూ కారేపల్లి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా సాగాయి.తెలుగు వాడుక భాషకు విశేష సేవలందించిన గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి అధ్యాపకులు,ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.తెలుగు భాష మాధుర్యం,విశిష్టత,మాతృభాష పరిరక్షణ ఆవశ్యకతపై విద్యార్థులకు వివరించారు.తెలుగు భాషను మాట్లాడటం,చదవడం,రాయడంతో పాటు దాని గొప్పతనాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు.కేజీబీవీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.తెలుగు భాష ప్రాధాన్యతను వివరిస్తూ ఉపన్యాసాలు, నాటికలు, నృత్యాలతో అలరించారు.తెలుగు వర్ణమాలను ప్రతిబింబిస్తూ విద్యార్థులు చేసిన క్యాట్‌వాక్ ప్రత్యేకంగా ఆకట్టుకుంది.అనంతరం తెలుగు భాష బోధనలో సేవలందిస్తున్న ఉపాధ్యాయులు,అధ్యాపకులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ రఘునీ సౌజన్య, అధ్యాపకులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు వైభవాన్ని చాటిన విద్యార్థులు



**టీ మీడియా, ఆగస్టు 29 ,ఆళ్లపల్లి :**
ఆళ్లపల్లి స్థానిక జెడ్పీహెచ్ఎస్ ఆళ్లపల్లి పాఠశాలలో వాడుక భాషా ఉద్యమ పితామహుడు, ప్రముఖ భాషా సంస్కర్త గిడుగు వెంకట రామమూర్తి గారి జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఘనంగా నిర్వహించారు.ఆగస్టు 29న జరిగే 'తెలుగు భాషా దినోత్సవం' ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించడానికి పాఠశాల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు విశేష సంఖ్యలో పాల్గొని, తమ రచనా ప్రావీణ్యాన్ని చాటుకున్నారు.గిడుగు వెంకట రామమూర్తి గారి జీవిత చరిత్ర, తెలుగు వాడుక భాషా విప్లవంలో ఆయన పోషించిన కీలక పాత్ర, మరియు మాతృభాష పరిరక్షణ–అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై విద్యార్థులు సమగ్రంగా వ్యాసాలు రాశారు.నేటి సాంకేతిక యుగంలో విద్యార్థులకు తెలుగు భాషా సౌందర్యం పట్ల ఆసక్తిని పెంచడం, వారిలో సృజనాత్మక ఆలోచనలు మరియు రచనా నైపుణ్యాలను పెంపొందించడమే ఈ పోటీల ముఖ్య లక్ష్యమని నిర్వహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాలాజీ, వీరన్న, వెంకటేశ్వర్లు, కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఉపాధ్యాయులు మాట్లాడుతూ --- "మాతృభాష మన సంస్కృతికి ప్రతీక అని, గ్రాంథిక భాషలో మాత్రమే ఉన్న సాహిత్యాన్ని సామాన్యులకు అందుబాటులోకి తెచ్చిన గిడుగు వారి సేవలు చిరస్మరణీయమని" కొనియాడారు. ?పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. త్వరలోనే విజేతలకు ప్రోత్సాహక బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు ఉపాధ్యాయ బృందం ప్రకటించింది.

# ప్రయాణికుల బాధ్యత మరచిన అర్ టి సి



**టీ మీడియా ,ఆగస్టు 29 ,పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని బస్టాండులో సీ సి రోడ్డు నిర్మాణ పనులు నడుస్తున్నాయి బస్టాండు బయట అర్ టి సి అధికారులు షామియానా తో (టెంట్) వేసి తాత్కాలిక ఏర్పాట్లు చేశారు అది రెండు రోజుల ముచ్చటగా చేసిన అర్ టి సి అధికారులు ప్రయాణికులు పిల్లలతో బస్టాండ్ బయట నిలువ నీడ లేక ఎండ వాన లతో అవస్థలు పడుతున్నారు స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో సర్పంచ్

**టీ మీడియా,ఆగస్ట్29,ములకలపల్లి:**
మండలంలో మూకమామిడి గ్రామ పంచాయతీ పరిధిలోని గుట్టగూడెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నూతనంగా నిర్మించిన ఇంటి గృహప్రవేశం ఘనంగా జరిగింది.లబ్ధిదారులు కాకా శ్రీదేవి--రమేష్ దంపతుల నూతన గృహాన్ని స్థానిక సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.మామిడి తోరణాలు,బంతిపూలతో అలంకరించిన ఇంటిలో కొబ్బరికాయ కొట్టి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని,గుట్టగూడెం గ్రామంతో సహా మూకమామిడి పంచాయతీ పరిధిలో అన్ని గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా కృషి చేస్తామని తెలిపారు.పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కనితి చిన్న వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అనంతుల సత్యనారాయణ,గ్రామ పెద్ద సవలం సత్యనారాయణ లబ్ధిదారుల కుటుంబ సభ్యులు,మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం




**టీ.మీడియా,ఆగస్టు29,చింతూరు:**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖ విభాగం ఆధ్వర్యంలో శనివారం తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.మణిమాల గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగు భాషకు,సరళత,సమానత్వం, ప్రజల నాడీకి దగ్గరగా ఉండేలా చేసిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి పంతులుగారు అని, పండితులకే పరిమితమైన గ్రాంథిక భాషను కాదని, సామాన్యులు మాట్లాడే వాడుక భాషను ( వ్యవహారిక భాష ) సాహిత్యానికి, చదువుకు అనుకూలంగా మార్చాలని ఆయన పోరాడారన్నారు. గిడుగు రామ్మూర్తి చేసిన కృషి వల్ల చదువు అందరికీ సులభంగా అందుబాటులోకి వచ్చిందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ముల్లి శేఖర్ మాట్లాడుతూ ఆంధ్ర దేశంలో వ్యవహారకభాషా ఉద్యమానికి మూలపురుషుడు గిడుగు రామ్మూర్తి అని, పండితులకే పరిమితమైన సాహిత్య సృష్టి, సృజనాత్మకత శక్తి ఉన్న ప్రతి ఒక్కరికి విద్యను అందేలా చేశారని, శిష్ట జన వ్యవహారిక భాషను గ్రంథ రచనకు చిత్తశుద్ధితో కృషిచేసిన అచ్చ తెలుగు చిచ్చర పిడుగు మన గిడుగు రామ్మూర్తి అనీ కొనియాడారు. తెలుగు విభాగధిపతి కె.లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ ఆధునిక తెలుగు భాషానిర్మాతల్లో ముఖ్యుడని,ఉపాధ్యాయుడు, చరిత్ర, శాసన పరిశోధకుడు, వక్త, విద్యావేత్తని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, పాటల పోటీలు నిర్వహించి, ప్రధమ ద్వితీయ తృతీయ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ వై.పద్మ, డాక్టర్ జి.ఝాన్సీ, ఆర్ మౌనిక, జి.సాయికుమార్ బి. శ్రీనివాసరావు, కె.కీర్తి, ఆర్.కిరణ్మయి, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అవుట్సోర్సింగ్ మెడికల్ ఉద్యోగుల భారీ ధర్నా



## ⏭ కలెక్టరేట్లు ముట్టడిస్తామంటూ హెచ్చరిక

**టీ.మీడియా,ఆగస్టు29,చింతూరు:**
పోలవరం జిల్లా చింతూరు ఏజెన్సీలో ఔట్సోర్సింగ్ మెడికల్ ఉద్యోగులు భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి నుండి ర్యాలీగా రాజీవ్ గాంధీ విగ్రహం వరకు వచ్చి మానవహారం నిర్వహించారు. తమకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ రెగ్యులర్ చేయాలంటూ నినాదాలు చేశారు. గత పది సంవత్సరాలుగా ప్రభుత్వానికి ఎన్నో సేవలు చేశామని గుర్తు చేసుకుంటూ.. ఆ సేవలను గుర్తించి మాకు రెగ్యులర్ ఉద్యోగులు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. చాలీచాలని జీతాలతో నానా అవస్థలు పడుతున్నామంటూ ఆవాపోయారు. గతంలో హామీ ఇచ్చినట్లుగా రెగ్యులర్జేషన్ చేయకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తామంటూ హెచ్చరించారు.

# సిపిఎం నాయకుడు వీరస్వామి మృతి



**టీ మీడియా ఆగస్టు 29 కూసుమంచి :**
సిపిఎం పార్టీ నాయకుడు చెరుకుపల్లి వీరస్వామి ( 90 ) మృతి పార్టీకి తీరని లోటని పాలేరు డివిజన్ సిపిఎం పార్టీ కార్యదర్శి బండి రమేష్ అన్నారు. కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామంలో వీరస్వామి పార్థివ దేహాన్ని శనివారం రమేష్ సందర్శించి, ఎర్ర జెండా కప్పి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీకి ఈ ప్రాంతంలో వీరస్వామి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మానరావు, మండల కార్యదర్శి తోటకూర రాజశేఖర్, గ్రామ శాఖ కార్యదర్శి చీర్ల రాధాకృష్ణ, శాఖ సభ్యులు, పార్టీ సానుభూతిపరులు పాల్గొని నివాళులర్పించారు.

# వేప చెట్టు విషయంలో 25 ఏళ్లుగా వివాదం

## ⏭ తండ్రి సహా మరో వ్యక్తిని హత్య





**టి మీడియా , ఆగస్టు 29 , సూర్యాపేట :**
సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలంలోని ఎర్రగడ్డ తండాలో దారుణం చోటుచేసుకుంది. ఇంటి సమీపంలో ఉన్న వేప చెట్టు విషయంలో రెండు వర్గాల మధ్య జరిగిన వివాదం ఇద్దరి హత్యకు దారి తీసింది. ఈ ఘటనలో ఇద్దరు మరణించగా, కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నంలో నిందితులు తమ సొంత తండ్రినే చంపేయడం ఈ విషాదాన్ని మరింత తీవ్రంగా మార్చింది.

చెట్టును నరికేశారని గొడవ పెట్టుకొని ఇళ్ల సరిహద్దులో ఉన్న వేప చెట్టు విషయంలో వెంకటేశ్వర్లు, భూక్యా సైదా కుటుంబాల మధ్య గత 25 ఏళ్లుగా వివాదం నడుస్తోంది. ఇవాళ ఉదయం సైదా కుమారులు రాము, పెద్దబాబులు వెంకటేశ్వర్లు ఇంటి ముందు కొన్ని వేప కొమ్మలను వేసి నిప్పు పెట్టారు. దీంతో వెంకటేశ్వర్లు కొంతమందిని పిలిపించి ఆ చెట్టును నరికించబోయారు. ఎన్నో సంవత్సరాలుగా చెట్టు కోసం వివాదం జరుగుతోందని, అలాంటప్పుడు చెట్టును ఎలా నరుకుతావని రాము, పెద్దబాబు వెంకటేశ్వర్లును ప్రశ్నించారు. వారి మధ్య వాగ్వాదం ముదరడంతో పెద్దబాబు గొడ్డలితో వెంకటేశ్వర్లుపై విచక్షణా రహితంగా దాడి చేయగా, అతడు అక్కడికక్కడే మృతి చెందాడు.

### గొడవగా చిత్రీకరించే యత్నం

వెంకటేశ్వర్లును తమ కుమారులు హతమార్చడం గమనించిన సైదా వారిని అడ్డుకోవడానికి ప్రయత్నించారు. దీంతో వారు వెంకటేశ్వర్లుకు మద్దతిస్తావా అంటూ తండ్రిపై కూడా గొడ్డలితో దాడి చేశారు. ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సైదా మృతి చెందాడు. చెట్టు విషయంలో జరిగిన పరస్పర ఘర్షణలో వెంకటేశ్వర్లు చనిపోయినట్లుగా చిత్రీకరించేందుకే నిందితులు తన సొంత తండ్రిపై దాడి చేశారని స్థానికులు చెబుతున్నారు. ఇదంతా గమనించిన గ్రామస్థులు భూక్యా సైదా ఇంటిపై రాళ్లతో దాడి చేశారు.

విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించగా మేళ్లచెరువు ఎస్సై నవీన్ కుమార్ తలకు గాయాలయ్యాయి. అతణ్ని వెంటనే హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అక్కడికి కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ ?రెడ్డి సైతం చేరుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### గ్రామస్థుల వ్యతిరేకత

నిందితుడు పెద్దబాబు గతంలో గ్రామంలో పలువురితో తరచూ గొడవలకు దిగడం, వారిపై కోర్టులో కేసులు వేస్తూ ఇబ్బందులకు గురి చేశాడని పోలీసులు చెబుతున్నారు. దీంతో అతని మీద గ్రామస్థులు ఆవేశంతో ఉన్నారని తెలిపారు. అలాగే ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న పెద్దబాబు తన ప్రవర్తన కారణంగా సుమారు 18 నెలల కిందట సస్పెండ్? కూడా అయ్యాడని వెల్లడించారు. ప్రస్తుతం ఇతని విడాకుల కేసు సైతం విచారణలో ఉన్నట్లు తెలిపారు.

# స్మార్ట్ రేషన్ కార్డులపంపిణీ



**టీ మీడియా ఆగస్టు 29 కూసుమంచి:**
కూసుమంచి మండలం గురవాయిగూడెం గ్రామ పంచాయతీ లో సర్పంచ్ బానోత్ బిక్షం నాయక్ ఆధ్వర్యంలో శనివారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జరిగింది. ప్రజలు ఈ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా బిక్షం నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో జి పి ఓ బానోత్ వసరం, ఫలిత్య కుశ, గ్రామ సెక్రటరీ రేషన్ డీలర్ బానోత్ బుజ్జి, వార్డు సభ్యులు రమాదేవి, దుర్గారావు, పద్మ, సతీష్ , తదితరులు పాల్గొన్నారు.

## 1/70 , 5వ షెడ్యూల్ రక్షణకు ఏకమవ్వాలి



### ఆదివాసీ సమన్వయ సమితి సభ

**టీ మీడియా, ఆగస్టు 29, ఆళ్లపల్లి:**

ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను, సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుకోవడానికి ప్రతీ ఒక్కరూ పోరాటాలకు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే, మాజీ జెడ్పీ చైర్మన్ డాక్టర్ చందా లింగయ్య దొర పిలుపునిచ్చారు. శనివారం ఆళ్లపల్లి మండలం మార్కోడ్ గ్రామంలోని శ్రీ రెక్కల రామక్క ప్రాంగణంలో 'ఆదివాసీ రాజ్యాంగ హక్కులు, సంస్కృతి–సాంప్రదాయాల పరిరక్షణ సమన్వయ సమితి' మండల స్థాయి సమావేశం పాయం రమేష్, కొమరం వెంకటకృష్ణల అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ చందా లింగయ్య దొర, జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు గొగ్గల ఆర్కే దొర, ప్రధాన కార్యదర్శి కొమరం శ్రీను మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీలకు రక్షణగా ఉన్న భూ బదలాయింపు నిషేధ చట్టం (1/70)ను రద్దు చేయాలని, 5వ షెడ్యూల్ ప్రాంతాలను తొలగించి స్థానిక సర్పంచ్, ఎమ్మెల్యే స్థానాల్లో గిరిజనేతరులకు అవకాశం కల్పించాలని సుప్రీంకోర్టు, హైకోర్టులలో పిటిషన్లు దాఖలు కావడం వెనుక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్ర దాగి ఉందన్నారు. గతంలో జీవో నంబర్ 3 రద్దయినప్పుడు ఆదివాసీ సంఘాలు, ఉద్యోగులు, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే తీర్పు వ్యతిరేకంగా వచ్చిందని గుర్తుచేశారు.హక్కుల పరిరక్షణ కోసం ఆదివాసీ ప్రజాప్రతినిధులు, సంఘాలు, ఉద్యోగ–ఉపాధ్యాయులు, యువత ఏకమై దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని కోరారు. అనంతరం ఆళ్లపల్లి మండల స్థాయి సమన్వయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉరివేసుకుని వ్యక్తి మృతి

**టీ.మీడియా.ఆగస్టు29,చింతూరు:**

పోలవరం జిల్లా చింతూరు ఏజన్సీలో వివాహేతర సంబంధం వ్యక్తి ఆత్మహత్యకు దారితీసింది. చింతూరు మండలం చట్టి గ్రామానికి చెందిన సోడే రాజ్ కుమార్ గత రాత్రి సుమారు 10 గంటల సమయంలో శబరి వంతెన సమీపంలో ఉన్న విద్యుత్ హెవీ లైన్ టవర్ కు ఉరివేసుకుని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. రాజ్ కుమార్ కు పెళ్ళయి ముగ్గురు సంతాన ఉన్నారు. ఇతడు మరో మహిళతో వివాహేతర సంబంధం ఏర్పడింది. అయితే ఈ విషయమై ఇంట్లో తరచూ గొడవలు జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు. గత రాత్రి రాజ్ కుమార్ తన వివాహేతర సంబంధ మహిళను తన ఇంట్లో భార్య తో కలిసి జీవించేందుకు ఒప్పించే క్రమంలో ముదిరిన వివాదంతో రాజ్ కుమార్ మనస్తాపానికి గురై రాత్రి 10 గంటల సమయంలో ఇంటి నుండి వెళ్లిపోయి ఉదయం ఉరివేసుకుని కనిపించినట్లు తెలిపారు.చింతూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉచిత శస్త్రచికిత్సలు



**టీ మీడియా, ఆగస్టు 29 ,ఆళ్లపల్లి :**

ఆళ్లపల్లి మండల పరిధిలోని అనంతోగు గ్రామ పంచాయతీలో శనివారం పాల్వంచ ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి గ్రామస్థుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో అనంతోగు, తిర్లాపురం, జిన్నెలగూడెం గ్రామాల ప్రజలకు వైద్య బృందం కంటి పరీక్షలు నిర్వహించిందిశిబిరానికి వచ్చిన పలువురు గ్రామస్థులు, వృద్ధులకు పరీక్షలు చేసి తగిన వైద్య సలహాలు, సూచనలు అందించారు. ప్రాథమిక పరీక్షల అనంతరం కంటి శుక్లాలు (క్యాటరాక్ట్) సమస్యతో బాధపడుతూ శస్త్రచికిత్స అవసరమైన వారిని వైద్యులు ఎంపిక చేశారుఎంపికైన వారిని మంగళవారం పాల్వంచలోని ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ప్రత్యేక వాహనం ఏర్పాటు చేస్తామని నిర్వాహకులు తెలిపారు. అక్కడ వారికి తుది పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు చేయడంతో పాటు, ఆసుపత్రిలో ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తామని వెల్లడించారు. గ్రామీణ ప్రాంత ప్రజల కోసం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న ఆసుపత్రి యాజమాన్యానికి, వైద్య బృందానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్తీ వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ గలిగె బుచ్చిరాములు, గ్రామ పెద్దలు ఊకె రామయ్య, ఊకె భద్రం, కిషోర్ బాబు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంపికి వినతిపత్రం



**టీ.మీడియా,ఆగస్టు29,పెబ్బేరు :**

వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం లోని వై శాఖాపూర్ గ్రామానికి చెందిన రాష్ట్ర కన్వీనర్ జక్కుల వెంకటయ్య

తెలంగాణ రాష్ట్ర (ఎస్ కె ఎం) సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు విజ్ఞాపన పత్రంను నాగర్ కర్నూలు యంపీ మల్లురవి కి సమర్పించారు ఆమెరికా భారత వాణిజ్య ఒప్పందంను వ్యతిరేకిస్తూ వివిధ డిమాండ్లు రైతాంగం వ్యవసాయ వినాశనం చేయవద్దని తెలిపారు ఎం పి ఎస్ కె ఎం వారికీ సమయం యిచ్చి అన్ని డిమాండ్లు వినటం జరిగింది పార్లమెంటులో వాటిని గూర్చి అవకాశాలు వినియోగించుకొని ప్రస్తావిస్తానని వాగ్దానం చేశారు ఈ కార్యక్రమంలో ఎస్కేయం రాష్ట్ర కన్వీనర్లు పశ్యపద్మ, టి సాగర్ వి.ప్రభాకర్ జక్కుల వెంకటయ్య మామిడాల భిక్షపతిఎ ఐ యు కె ఎస్ బి రాము ఎ ఐ కె ఎం ఎస్ నాయకులు విజయ్ పాల్గొన్నారు.

# హత్య కేసు ఛేదించిన పోలీసులు

**⏭ ఇద్దరు అరెస్ట్**



**టీ.మీడియా.ఆగస్టు29, మధిర :**

ఆత్కూరు రోడ్డులోని పీవీఆర్ ఫంక్షన్‌హాల్ ఎదురుగా కాసర్ల వెంకటేశ్వరరావు బ్రిక్స్ కంపెనీకి వెళ్లే బండ్ల దారిలో జరిగిన హత్య కేసును మధిర టౌన్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఏసీపీ, వైరా తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఖమ్మంలోని గట్టయ్య సెంటర్‌కు చెందిన ఎండీ తాలీమ్ (45), వృత్తిరీత్యా టైలర్, ఆగస్టు 10న రాత్రి బ్రిక్స్ కంపెనీ వద్దకు వెళ్లాడు. అక్కడ గుంజి రాములమ్మతో అసభ్యకరంగా ప్రవర్తించడంతో గద్దల జమలయ్య ఏపోబు అతడిపై కర్రతో పలుమార్లు దాడి చేయడంతో తాలీమ్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.అనంతరం రాములమ్మ మృతుడి సెల్‌ఫోన్‌ను తీసుకోగా, ఇద్దరూ కలిసి హత్యకు ఉపయోగించిన కర్ర, సెల్‌ఫోన్‌ను జలుగుమాడు ప్రాంతంలోని గదికి తీసుకెళ్లి దాచిపెట్టినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.హత్య విషయం కంపెనీ యజమాని కాసర్ల వెంకటేశ్వరరావు, అతని పెద్దల్లుడు పేరయ్యలకు తెలియడంతో పోలీసులకు సమాచారం ఇవ్వకుండా నిందితులను అక్కడి నుంచి వెళ్లిపోవాలని సూచించినట్లు పోలీసులు తెలిపారు. హత్యకు ఉపయోగించిన కర్రను దాచిపెట్టాలని చెప్పడంతో పాటు, జమలయ్య ఫోన్‌లోని కాల్‌లిస్ట్‌లోని కొన్ని నంబర్లను తొలగించినట్లు గుర్తించారు. దీంతో కాసర్ల వెంకటేశ్వరరావు, పేరయ్యలను కూడా ఈ కేసులో నిందితులుగా చేర్చినట్లు పోలీసులు వెల్లడించారు.హత్యకు ఉపయోగించిన కర్ర, మృతుడి సెల్‌ఫోన్, రక్తపు మరకలు ఉన్న నిందితుడి దుస్తులు, నిందితుడి సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసుకు సంబంధించిన తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని ఏసీపీ, వైరా తెలిపారు.

# తుమ్మలచెరువుకు గోదారి జలాలు

**⏭ నెరవేరిన రైతుల దశాబ్దలనాటి కళ**



**టీ మీడియా ఆగస్టు 29 ,పినపాక:**

అశ్వాపురం మండలంలో గల తుమ్మలచెరువుకు గోదావరి నీరు లిఫ్ట్ ద్వారా ఏర్పాటు చేయాలని ఆనాడు అధికార తెలుగుదేశం పార్టీ లో మంత్రిగా ఉన్న శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు ఈ ప్రాంతానికి వచ్చినప్పుడల్లా శ్రీ కొల్లు మల్లారెడ్డి గారి ఆధ్వర్యంలో రైతులు వారిని కోరేవారు. సీతారామ ప్రాజెక్టుకు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు శ్రీకారం చుట్టిన తర్వాత తుమ్మలచెరువుకు నీరు అందించాలనే సంకల్పంతో మొదటి టీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు గారు తుమ్మలచెరువుతో పాటు అశ్వాపురం మండలాన్ని సస్యశ్యామలం చేయాలని ఉద్దేశంతో మారెళ్ళ పాడు ప్రాజెక్టు ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించి అంచనాలు తయారు చేయించినారు.

రెండోసారి టిఆర్ఎస్ ప్రభుత్వం రాగానే ఈ ప్రతిపాదనలు మంజూరి చేయగా అప్పటి ప్రభుత్వ విప్ రేగా కాంతారావు గారు ఈ ప్రాజెక్టు శంకుస్థాపన చేసినారు కానీ తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం పోగానే ఈ ప్రాజెక్టు మూలన పడుతుంది ఏమో అని రైతులు నిరాశ చెందినారు కానీ అదృష్టవశాత్తు రైతు పక్షపాతి అయిన శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు మంత్రి కావడం వల్ల ఒకటికి పది సార్లు ప్రాజెక్టును సందర్శించి అధికారులను పరుగులు పెట్టించి పనులు పూర్తి చేయించినారు. ఒక దశలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారికి ప్రాజెక్టు పనులు పూర్తి అయ్యేవరకు నిరంతరం పరిశీలించమని ఆగస్టు నెల చివరికి తుమ్మలచెరువుకు నీళ్లు ఇచ్చి తీరాలని ఎమ్మెల్యే గారిని ఆదేశించగా దాదాపు 20 రోజుల నుండి రాత్రి పగలు అక్కడే ఉండి పనులు పూర్తి చేయించినారు ఏది ఏమైనా దశాబ్దాల కల నెరవేరినందుకు తుమ్మలచెరువు ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు మరియు మిగతా పనులు కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి మిగిలి ఉన్న ఆయకట్టు రైతులకు కూడా సాగునీరు అందించి ఆదుకోవాలని శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారిని రైతుల పక్షాన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పినపాక నియోజకవర్గం సీనియర్ నాయకులు తుమ్మల వీరాభిమాని కోలేటి భవాని శంకర్ కోరారు.

# భారీగా మత్తుపదార్థాలు స్వాధీనం

**⏭ పోలీసుల అదుపులో 9 మంది నిందితులు**




**టి మీడియా , ఆగస్టు 29 , హైదరాబాద్ బ్యూరో :**

రాష్ట్రవ్యాప్తంగా గంజాయి విక్రయాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అధికారుల చేతికి చిక్కకుండా మత్తు పదార్థాలను అమ్ముతున్నారు. దీనికి అధికంగా యువతనే బలవుతుండటం ఆందోళనకరం. పోలీసులు దీనిపై ఎన్ని చర్యలు తీసుకుంటున్నా విక్రయదారులు కొత్త దారులు వెతుకుతున్నారు. తాజాగా కరీంనగర్? జిల్లాలో మత్తు పదార్థాలు అమ్ముతున్న ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న డ్రగ్స్?ను స్వాధీనం చేసుకున్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తులు

బొమ్మకల్?లోని నేచర్? క్యూర్? హాస్పిటల్ సమీపంలో ఇది వెలుగులోకి వచ్చింది. అక్కడ 9 మంది వ్యక్తులు ఒకే దగ్గర గుమిగూడి వారి సంచుల్లోని వస్తువులను సరి చేసుకుంటూ ఏదో విషయమై చర్చిస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయంగా తెలిసింది. వెంటనే కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై లక్ష్మారెడ్డి సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ అనుమానంగా ఉన్న 9 మందిని అదుపులోకి తీసుకుని విచారించారు.

వేరు వేరు జిల్లాలకు చెందిన వారిగా గుర్తింపు వారంతా కరీంనగర్?, మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల ప్రాంతాలకు చెందిన మొర్రి ఆకాశ్, పుట్టపాక విష్ణు సాయి, భైనవేని నితీశ్?, కోసిని బాలచందర్, గుండు మనోహర్, విస్కుమల్లి విశాల్, గుండు కృష్ణగిరి, సిరిసిల్ల ప్రభాస్, మాకుల శివప్రసాద్?గా గుర్తించారు. వీరి వయసు 20 నుంచి 25 ఏళ్లలోపే ఉంటుంది. పట్టుబడిన వారంతా బీటెక్, డిగ్రీ, హోటల్ మేనేజ్‌మెంట్ పూర్తి చేసి ఓ ముఠాగా ఏర్పడినట్టు పోలీసులు తెలిపారు. వీరు గత కొంతకాలంగా కరీంనగర్? పరిసర ప్రాంతాల్లో హాష్ ఆయిల్, గంజాయిని విక్రయిస్తున్నట్లు తేలింది.

తక్కువ ధరలకే కొనుగోలు

అల్లూరి సీతారామరాజు జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న కొండ ప్రాంతాల నుంచి హాష్? ఆయిల్?, గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి వాటిని రైలు మార్గంలో కరీంనగర్?కు తీసుకువచ్చి విక్రయిన్నారు. ఈ విషయాన్ని నిందితులు పోలీసులకు వెల్లడించారు. మాదక ద్రవ్యాల విక్రయాల ద్వారా అధిక లాభాలు వస్తుండటంతో ఈ దందాకు అలవాటుపడ్డారు. అలా రూ.7 లక్షలు సమకూర్చుకుని గంజాయి కొనుగోలు చేయించినట్లు తేలింది. అంతేకాక వీరు కరీంనగర్?లోని డీమార్ట్? సమీపంలోని మెడికల్? షాప్?లో టపాల్?-50 అనే డ్రగ్? ట్యాబ్లెట్లను కొనుగోలు చేస్తున్నారు. స్థానిక జ్యోతినగర్?లో ఓ గదిని అద్దెకు తీసుకుని వాటిని నీటిలో నానబెట్టి సిరంజీల ద్వారా వినియోగిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది.

మత్తు పదార్థాలు స్వాధీనం

గంజాయితో పాటు హాష్? ఆయిల్?ను ప్రత్యేక పరికరాల ద్వారా పొగ రూపంలో తీసుకుంటున్నట్లు నిందితులు పోలీసులకు చెప్పారు. ఈ క్రమంలో నిందితుల నుంచి 500 గ్రాముల హాష్ ఆయిల్, అర కిలో గంజాయి, 60 డ్రగ్ ట్యాబ్లెట్లు, 14 సిరంజీలు, హాష్ ఆయిల్ వినియోగించే పరికరాలు, 8 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాల విలువ ప్రభుత్వ అంచనా ప్రకారం రూ.6 లక్షలు ఉంటుందని తెలిపారు. అలాగే డ్రగ్? ట్యాబ్లెట్లన అమ్మిన మెడికల్ షాప్? నిర్వాహకుడిపై కూడా కేసు నమోదు చేశారు. నిందితులపై ఎన్?డీపీఎస్? యాక్ట్?, డ్రగ్స్? యాక్ట్?, ఇతర సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి రిమాండ్?కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# పురిటి ఖర్చుకు ఇక చెక్






- **సుగుణ హాస్పిటల్‌లో రూ.15 వేలకే డెలివరీ**
- **నార్మల్ అయినా.. సిజేరియన్ అయినా ఒకే ప్యాకేజీ**

**టీ మీడియా ఆగస్టు 29 , ఖమ్మం:**
బిడ్డ పుట్టబోతుందన్న ఆనందం ఒకవైపు.. డెలివరీ ఖర్చెంత అవుతుందోనన్న ఆందోళన మరోవైపు. ప్రస్తుతం వైద్య ఖర్చులు భారీగా పెరిగిపోతున్న నేపథ్యంలో సామాన్య కుటుంబాల్లో ఇదొక పెద్ద సమస్యగా మారింది. నెలల తరబడి బిడ్డ కోసం ఎదురుచూసిన కుటుంబం.. ప్రసవ సమయం దగ్గరపడే కొద్దీ ఆసుపత్రి ఖర్చుల గురించి లెక్కలు వేసుకోవాల్సి వస్తోంది. పరీక్షలు, మందులు, డెలివరీ ఛార్జీలు, మత్తు వైద్యుడి సేవలు.. ఇలా ఒక్కో ఖర్చు కలుస్తూ చివరకు పెద్ద మొత్తంగా మారుతోంది. నార్మల్ డెలివరీ అనుకున్నా పరిస్థితులను బట్టి సిజేరియన్ చేయాల్సి వస్తే ఖర్చు మరింత పెరుగుతుంది.

ఇలాంటి సమయంలో తల్లీబిడ్డల ఆరోగ్యంతో పాటు కుటుంబాల ఆర్థిక భారాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని సుగుణ హాస్పిటల్ ప్రత్యేక ప్రసవ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది.

**రూ.15 వేలకే డెలివరీ!**
నార్మల్ డెలివరీ అయినా.. సిజేరియన్ డెలివరీ అయినా.. కేవలం రూ.15 వేలకే ప్రత్యేక ప్యాకేజీ అందించేందుకు సుగుణ హాస్పిటల్ శ్రీకారం చుట్టింది. ఈ ప్యాకేజీలో డెలివరీ ఛార్జీలతో పాటు అవసరమైన మందులు, అనస్థీషియా వైద్యుని సేవలు, రక్త పరీక్షలు, డెలివరీకి సంబంధించిన అవసరమైన ఇతర సేవలను కూడా అందిస్తోంది. దీంతో ప్రసవం కోసం ఆసుపత్రిని ఆశ్రయించే కుటుంబాలకు ఖర్చు విషయంలో కొంత ఊరట లభించే అవకాశం ఉంది.

**ఇక ఆనందమే .. ఆందోళన వద్దు!**
బిడ్డ పుట్టడం ప్రతి కుటుంబానికి జీవితంలో మరచిపోలేని సందర్భం. కానీ ఆ ఆనంద సమయంలోనే "బిల్లు ఎంత వస్తుందో?" అన్న ఆలోచన వెంటాడితే పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.
రోజువారీ సంపాదనపై ఆధారపడే కుటుంబాల నుంచి మధ్యతరగతి కుటుంబాల వరకు.. ఒక్కసారిగా వచ్చే పెద్ద వైద్య ఖర్చు కుటుంబ బడ్జెట్‌ను మార్చేస్తుంది. కొందరైతే అప్పులు చేయాల్సిన పరిస్థితిని కూడా ఎదుర్కొంటారు.
అందుకే వైద్యం అందుబాటులో ఉండటమే కాదు.. దాని ఖర్చు కూడా సామాన్యుడికి అందుబాటులో ఉండాలి అన్న ఆలోచనతో సుగుణ హాస్పిటల్ ఈ ప్రత్యేక ప్యాకేజీని అందిస్తోంది.

**తల్లికి భరోసా.. కుటుంబానికి ఊరట**
ప్రసవ సమయంలో తల్లి, బిడ్డ ఆరోగ్యమే మొదటి ప్రాధాన్యం. అదే సమయంలో కుటుంబ సభ్యులు ఆర్థిక భారం గురించి ఆందోళన చెందకుండా ఉండటం కూడా అవసరం. తల్లీబిడ్డల ఆరోగ్యమే లక్ష్యంగా.. అతి తక్కువ ఖర్చులో ప్రసవ సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్యాకేజీని తీసుకొచ్చినట్లు సుగుణ హాస్పిటల్ యాజమాన్యం చెబుతోంది. ప్రసవం కోసం ఆసుపత్రిని సంప్రదించే వారు ప్యాకేజీలో ఏమేమి ఉంటాయి, అదనంగా అవసరమయ్యే వైద్య సేవలకు అయ్యే ఖర్చులు ఏంటి అనే విషయాలను ముందుగానే తెలుసుకోవడం మంచిది.

**ఖర్చు తగ్గితే.. ఆనందం రెట్టింపు**
వైద్యం ఖరీదవుతున్న ఈ రోజుల్లో కుటుంబానికి వచ్చే పెద్ద ఖర్చుల్లో ప్రసవ వ్యయం కూడా ఒకటి. అలాంటి సమయంలో అందుబాటు ధరలో వైద్య సేవలు అందించే ప్రయత్నాలు సామాన్య కుటుంబాలకు ఎంతో ఉపయోగపడతాయి. బిడ్డ పుట్టే వేళ.. కుటుంబం హాస్పిటల్ బిల్లు గురించి కాకుండా బిడ్డ భవిష్యత్తు గురించి ఆలోచించాలి. అందుకే తల్లీబిడ్డల ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తూనే.. కుటుంబాలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించే లక్ష్యంతో సుగుణ హాస్పిటల్ అందిస్తున్న రూ.15 వేల ప్రసవ ప్యాకేజీ ప్రతి కుటుంబానికి భరోసాగా కనిపిస్తోంది.




# శ్రీనిధి లోజాతీయ క్రీడా, తెలుగు భాషా దినోత్సవలు




**టీ.మీడియా,ఆగస్టు29,మధిర:**
స్థానిక శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్‌లో మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సెక్రటరీ డ కరస్పాండెంట్ బి. అంజన్ బాబు చేతుల మీదుగా మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం డైరెక్టర్ సి.హెచ్. చందు, ప్రిన్సిపల్ డి. శ్రీనివాసరావు, పి.డి. ప్రవీణ్ కుమార్త దితరులు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మేజర్ ధ్యాన్ చంద్ జీవితం, క్రీడా ప్రస్థానం, హాకీ రంగానికి ఆయన చేసిన సేవలు, క్రీడల పట్ల ఆయనకున్న అంకితభావం గురించి వివరించారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, నాయకత్వ లక్షణాలు, టీమ్ స్పిరిట్‌ను పెంపొందిస్తాయని తెలియజేశారు.అదేవిధంగా తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు తెలుగు భాష గొప్ప తనాన్ని తెలిపారు .

# సన్న వడ్ల బోనస్ కు సెప్టెంబర్ 10 ఆఖరు

- **వ్యవసాయ అధికారి పైడితల్లి**



**టీ.మీడియా,ఆగస్టు29, సుల్తానాబాద్:**
పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలో సన్న రకం వడ్ల బోనస్ పొందేందుకు రైతులు విత్తన కొనుగోలు పత్రాలను స్థానిక ఏఈఓ వద్ద నమోదు చేసుకోవాలని, అధికారిక డీలర్లు లేదా సొంత సీడ్ ప్లాంట్ల రశీదులను సెప్టెంబర్ 10 లోపు సమర్పించాలని మండల వ్యవసాయ అధికారి పైడితల్లి శనివారం తెలిపారు.
వానాకాలం పండించిన పంట ప్రభుత్వ విక్రయా కేంద్రంలో విక్రయించుటకు గ్రామ వాలంటీర్ ద్వారా పంట నమోదు ప్రక్రియ తప్పనిసరి. అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకం దక్కేలా అధికారులుపనిచేస్తున్నారు అని, నిబంధనల ప్రకారం గడువులోగా వివరాలు సమర్పించాలని స్పష్టం చేశారు.
వాలంటీర్ ద్వారా పంట నమోదు తప్పనిసరి పంట దిగుబడిని అధికారిక కొనుగోలు కేంద్రాలలో విక్రయించడానికి గ్రామ వాలంటీర్ ద్వారా క్షేత్రస్థాయి పంట నమోదు చేయించుకోవడం తప్పనిసరి. సాగు విస్తీర్ణం, రకం వివరాలను కచ్చితంగా నమోదు చేసినప్పుడే ధాన్యం విక్రయాల సమయంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తవని ఏవో స్పష్టం చేశారు.

# సింగరేణి వార్షిక క్రీడా పోటీలకు ఏర్పాట్లు

- **శ్రీరాంపూర్ ఏరియాలో సెప్టెంబర్ 4 నుంచి ప్రారంభం**
- **జీఎం మునిగంటి శ్రీనివాస్**



**టీ.మీడియా,ఆగస్టు29,మంచిర్యాల:**
జిల్లాలోని శ్రీరాంపూర్ ఏరియాలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఏటా నిర్వహించే శ్రీరాంపూర్ ఏరియా ఇంటర్ డిపార్ట్మెంట్ క్రీడా పోటీలు సెప్టెంబర్ 4 నుంచి ప్రగతి స్టేడియంలో ప్రారంభం కానున్నాయని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ వార్షిక క్రీడా పోటీలు సెప్టెంబర్ 4న వాలీబాల్, సెప్టెంబర్ 5న బాస్కెట్ బాల్, 6న షటిల్ బ్యాడ్మింటన్ (మెన్డ ఉమెన్) , టేబుల్ టెన్నిస్ (మెన్డ ఉమెన్) , చెస్, క్యారమ్స్, 7న బాల్ బ్యాడ్మింటన్, 8న ఫుట్ బాల్, 9న హాకీ, 10న లాన్ టెన్నిస్, 11న కబడ్డీ, 12,. 13 తేదీలలో క్రికెట్, 15న అథ్లెటిక్స్(మెన్ డ ఉమెన్), త్రోబాల్ (ఉమెన్), స్విమ్మింగ్(మెన్), 20న కల్చరల్ ఈవెంట్స్ (మెన్ డ ఉమెన్), 27న పవర్ లిఫ్టింగ్(మెన్డఉమెన్), బాడీ బిల్డింగ్(మెన్) పోటీలు జరగనున్నాయన్నారు.
ఏరియాలోని అన్ని విభాగాల్లో 4 జట్లుగా పోటీలు
శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్మెంట్లు కలిపి మొత్తం నాలుగు జట్లుగా పోటీలలో ఉంటాయని జీఎం మునిగంటి శ్రీనివాస్ పేర్కొన్నారు. ాాౠా-1 డ ాాౠా-3 టీమ్ 1,=ఖ-5, ×ఖ-1 డ ×ఖ-ాజ టీమ్ 2,=ఖ-7 డ =ఖచీ టీమ్ 3, ాాౠా ాజ / ఇతర డిపార్ట్మెంట్లు డ ాూౠా టీమ్ 4 లో ఉండనున్నాయన్నారు. ప్రగతి స్టేడియం, శాంతి స్టేడియం, ాజూాా క్లబ్, జజజ, సేవా భవన్, నస్పూర్ వేదికల్లో పోటీలు నిర్వహించబడునని, శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్మెంట్ల క్రీడల్లో ప్రావీణ్యం కల ఉద్యోగిణి, ఉద్యోగులు గ్రూప్లుగా ఏర్పడి పోటీలలో పాల్గొని 2026-27 వార్షిక క్రీడలను విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**టీ.మీడియా,ఆగస్టు29, ముస్తాబాద్:**
హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బందనకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు పర్షరాములు పర్యవేక్షణలో క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ తో పాటు వార్డు సభ్యులు వెంకటరెడ్డి, యాదగిరి గౌడ్ హాజరై ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలు సమర్పించి ఘన నివాళు లర్పించారు. అనంతరం విద్యార్థుల క్రీడా పోటీలను తిలకించారు. వివిధ క్రీడాంశాలలో ప్రతిభ కనబరిచి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.క్రీడా పోటీల నిర్వహణకు ప్రోత్సాహంగా బహుమతులు అందించిన యువజన సభ్యులు ఎనగందుల, నర్సింలు, నరేష్, మోట్ల వెంకటేష్ లను అభినందించారు. తదుపరి గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు జీవితంలో ఎంతో ముఖ్యమైనవని, క్రీడల ద్వారా మానసిక శారీరక ఉల్లాసం, క్రమశిక్షణ, ఐకమత్యం, నాయకత్వ లక్షణాలలు పెంపొందుతాయని విద్యార్థులకు తెలిపారు. మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా ఈ క్రీడలు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ధ్యాన్చంద్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు క్రీడారంగంలో రాణిస్తూ బాగా చదవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకట గోపాల చారి, సత్యనారాయణరావు, శారదాదేవి, రాములు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# వేగవంతంగా గోదావరి పుష్కర పనులు

- **భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్**

**టి మీడియా , ఆగస్టు 29 , హైదరాబాద్ :**
2027 జూన్ - జూలై నెలలో జరుగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని భద్రాద్రి జిల్లాలోని ఆయా పుష్కర ఘాట్ ల వద్ద భక్తుల సౌకర్యార్థం పుణ్య స్నానాలు ఆచరించేందుకు వీలుగా సదుపాయాల కల్పన పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో కలిసి హైదరాబాద్ నుండి శనివారం రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంత రావులు ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ప్రభుత్వం సంకల్పించిన దృష్ట్యా, పుష్కర ఘాట్ల వద్ద విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని వారు సూచించారు. ఇప్పటికే ఆమోదం పొందిన పనులను మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించి తక్షణమే ప్రారంభించాలని అన్నారు. ఈ పనుల పర్యవేక్షణ కోసం తగిన అనుభవం కలిగిన సీనియర్ అధికారిని స్పెషల్ ఆఫీసర్ గా నియమించాలని అన్నారు.భూసేకరణ అవసరమైన పక్షంలో వెంటనే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. పుష్కరాలకు మరో పది నెలల గడువు మాత్రమే మిగిలి ఉన్నందున సదుపాయాల కల్పన పనులను చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని హితవు పలికారు. వారం వారం పనుల ప్రగతిని సమీక్షిస్తూ, నివేదికలు సమర్పించాలని సూచించారు.

